మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

శనివారం SATURDAY 4.5.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 13 ॥ సంచిక (Issue): 330 ॥ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline



గోదావరిఖనిలో శుక్రవారం జరిగిన రోడ్‌షోలో జనసందోహాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్. చిత్రంలో పెద్దపల్లి బీఆర్‌ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్



# అదానీ బొగ్గుతో సింగరేణి బుగ్గి

## బడేభాయ్, చోటేభాయ్ కలిసి భారీ కుట్ర.. కార్మికులారా జర భద్రం: కేసీఆర్

- ప్రైవేటీకరణే మోదీ పాలన.. ప్రమాదంలో ప్రభుత్వరంగం
- నన్ను ఎలాగైనా నిలువరించాలనే నా గొంతు నొక్కిండ్రు!
- బస్సుయాత్రపై కాంగ్రెస్, బీజేపీ కుట్ర.. అందుకే నిషేధం
- హామీలకు ముఖ్యమంత్రి ఎగనామం.. ప్రజలకు మోసం
- పంట బోనస్ ఓ బోగస్.. తులం బంగారం తుస్సుమన్నది
- తొండి చేసేటోడే దేవుడి మీద రోజుకో ఒట్టు పెట్టుకుంటడు
- బీజేపీకి 200 కూడా రావు.. కేంద్రంలో వచ్చేది సంకీర్ణమే
- కాంగ్రెస్‌ది మూడోస్థానం.. దానికి ఓటేస్తే బీజేపీకే లాభం
- తెలంగాణ ప్రమాదంలో పడ్డప్పుడు మనం ఏకం కావాలె
- ఎన్నికల్లో గత్తరబిత్తర కావొద్దు.. ఆలోచించి ఓటెయ్యాలె
- ఈ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలుపుతోనే తెలంగాణ గెలుపు
- గోదావరిఖని రోడ్‌షోలో బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్

**ఎక్కువ ధరకు అదానీ బొగ్గు కొనాలని ప్రధాని ఒత్తిడి .. అదే అదానీని దావోస్‌లో కలిసి స్వాగతం చెప్పిన రేవంత్**

**మంచిగ ఉన్న సంస్థను నిండా ముంచిందే కాంగ్రెస్.. ఇప్పుడు పూర్తిగా లేకుండా చేయాలని చూస్తున్నరు**

**బీజేపీ, కాంగ్రెస్ కలిసి సింగరేణిని అమ్మేయజూస్తున్నయ్.. అప్రమత్తంగా లేకపోతే కార్మికుల నోట్లో మట్టే**

### రెండు తులాలు ఇస్తున్నరట గదా?

**రేవంత్** హామీల ఎగవేతపై రామగుండం రోడ్‌షోలో కేసీఆర్ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. 'మనం కల్యాణలక్ష్మి ఇస్తుంటిమి. వీళ్లు తులం బంగారం కలిపి ఇస్తమన్నరు. ఇచ్చిండ్రా? మీకు రెండు తులాలు వచ్చిందటగదా. నిజమేనా?' అనగా.. లేదు లేదంటూ ప్రజలనుంచి సమాధానం వచ్చింది. 'కనీసం తులం బంగారమన్న ఇచ్చిండ్రా? లేదా?' అని అడగగా.. 'ఎక్కడా రాలేదు' అని ప్రజలు ప్రతిస్పందించారు. 'అంటే తులం బంగారమూ తుస్సుమన్నట్టేనా' అని కేసీఆర్ అనడంతో నవ్వులు విరిశాయి. మరో సందర్భంలో 'మీ అందరికీ 6వేల పెన్షన్ ఇచ్చిండ్రంట కదా' అని కేసీఆర్ ప్రశ్నించగా.. ప్రజలు రాలేదని సమాధానమిచ్చారు. 'నాలుగు వేల పెన్షన్ కూడా ఇయ్యట్లేదా? మేం ఇచ్చిన రెండువేల పెన్షన్ కూడా జనవరి నెలలో ఎగబెట్టిండ్రు గుర్తున్నదా?' అని కేసీఆర్ వ్యాఖ్యానించారు.

ఎన్నికల్లో మతాల గురించి మాట్లాడటం నిబంధనలకు విరుద్ధం. హోంమంత్రి అమిత్‌షా రోజూ దేవుడిబొమ్మ నెత్తిమీద, చేతుల్లో పెట్టుకొని సభల్లో మాట్లాడితే ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియాకు కనిపించదు. డైరెక్ట్‌గానే హిందువులు, ముస్లింలని అడ్డగోలుగా స్వయంగా దేశ ప్రధాని మాట్లాడితే ఈసీకి కనిపించదు. 'నీ గుడ్లు పీకి గోలీలు ఆడతా.. నీ పేగులు తీసి మెడలో వేసుకుంటం, నిన్ను పండబెట్టి తొక్కుతం' అని సీఎం మాట్లాడితే ఎన్నికల కమిషన్‌కు అది సభ్యంగా కనిపిస్తున్నది. - కేసీఆర్

### వాళ్ల గుండెలు వణుకుతున్నయ్.. అందుకే ఆగవట్టిండ్రు

48 గంటల తర్వాత.. నిషేధించిన నా గొంతు మళ్లీ మాట్లాడుతున్నది. నేను ఏం చేశానని నా గొంతును ఆపారు? ఎందుకు నా గొంతు నొక్కిండ్రు? కేసీఆర్ బస్సుయాత్ర ప్రారంభమైన తర్వాత కాంగ్రెస్, బీజేపీలకు గుండెలు వణుకుతున్నయ్. ఇద్దరికిద్దరు కుమ్మక్కయ్యి ఎట్లయిన నన్ను ఆగవట్టాలెనని, నిలువరించాలెనని కుట్ర చేసి, నాపై బ్యాన్ పెట్టించిండ్రు. - కేసీఆర్

› 2

## కదం తొక్కిన ఖని.. జనం ప్రతిధ్వని

**కార్మిక క్షేత్రంలో కేసీఆర్‌కు అపూర్వస్వాగతం** › 5

**రోడ్‌షోతో జనసంద్రమైన గోదావరిఖని చౌరస్తా**

**నవ్వుతూ.. నవ్విస్తూ ప్రశ్నలు సంధించిన కేసీఆర్**

## వామపక్షాలకు కేసీఆర్ సూటి సవాల్

**మీరు కాంగ్రెస్ వైపా.. కార్మికుల వైపా?** › 5

**అదానీతో మిలాఖత్‌పై సీఎంతో జవాబు చెప్పించండి**

**నేటిలోగా నా ప్రశ్నకు బదులివ్వండి: కేసీఆర్**

## జూన్ 2న 'టెట్'

**రాష్ట్ర ఆవిర్భావం రోజున నిర్వహణపై విమర్శలు**

**సబ్జెక్టుల వారీగా పరీక్షల షెడ్యూల్ విడుదల**

› 6

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 58 | 129 | 219 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 151 | 249 |

Conditions Apply.

Issued in the interest of consumers







రోహిత్ ఆత్మహత్యపై రాష్ట్ర పోలీసుల నివేదికను నిరసిస్తూ శుక్రవారం హెచ్‌సీయూలో ఆందోళనకు దిగిన విద్యార్థులు

# రోహిత్ వేముల దళిత్ కాదట!

## ఆయన ఆత్మహత్యకు వివక్ష కారణం కాదట

**కులం బయటపడుతుందనే బలవన్మరణం**

**హైకోర్టుకు రాష్ట్ర పోలీసుల దర్యాప్తు నివేదిక**

**నిందితులైన బీజేపీ నేతలందరికీ క్లీన్‌చిట్**

**మరి నాటి రాహుల్ పరామర్శ సంగతేంది?**

**మ్యానిఫెస్టోలో చెప్పిన 'న్యాయం' ఇదేనా?**

**దర్యాప్తు తీరుపై తల్లి, సోదరుడి అనుమానం**

**మళ్లీ హెచ్‌సీయూలో విద్యార్థుల ఆందోళన**

కుల వివక్షతో అవమానానికి గురై ఆత్మహత్య చేసుకున్న హెచ్‌సీయూ పీహెచ్‌డీ స్కాలర్ రోహిత్ వేముల కుటుంబానికి న్యాయం చేయాలంటూ ఎనిమిదేండ్ల కిందట అప్పటి ఏఐసీసీ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీ నిరాహార దీక్షలో పాల్గొన్నారు. కుల ఆధిపత్యానికి దళిత విద్యార్థి బలయ్యాడని గొంతెత్తారు. ఈ ఘటనతో కదిలిపోయిన రాహుల్ ఏకంగా పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ తాజా మ్యానిఫెస్టోలో 'రోహిత్ వేముల యాక్ట్'ను చేర్చారు. విద్యాసంస్థల్లో కుల వివక్షపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

అదే కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో మాత్రం రోహిత్ వేముల అసలు దళితుడే కాదని కోర్టుకు ప్రభుత్వం నివేదిక సమర్పించింది. ఫలితంగా హైకోర్టు ఆ కేసును మూసివేస్తూ నిందితులుగా పేర్కొన్నవారందరికి క్లీన్‌చిట్ ఇచ్చింది. కాంగ్రెస్ అగ్రనేత దళితుల పక్షాన నిలబడితే, రేవంత్‌రెడ్డి సర్కారు మాత్రం దళితులుగా కూడా గుర్తించడం లేదంటూ విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ శుక్రవారం హెచ్‌సీయూలో భారీ ప్రదర్శనకు దిగారు. › 8

# భాగ్ రాహుల్ భాగ్

- కాంగ్రెస్ నేత పరుగులపై బీజేపీ ఎద్దేవా
- మొన్న అమేథీ.. నిన్న వయనాడ్.. ఇప్పుడు రాయ్‌బరేలీ నుంచి రాహుల్ పోటీ
- పరాజయ భయంతోనే సెగ్మెంట్ల మార్పు
- 24 ఏండ్లకు అమేథీని వీడిన గాంధీ పరివార్
- వయనాడ్‌లో గెలుపూ అనుమానమే
- అందుకే రాయ్‌బరేలీ నుంచి నామినేషన్



న్యూఢిల్లీ, మే 3: కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని ఓటమి భయం వెంటాడుతున్నదా? ఒక్క ఓటమికే అమేథీలో పోటీకి భయపడ్డారా? గత ఎన్నికల్లో అమేథీలో ఎదురైన పరాభవం ఈసారి వయనాడ్‌లోనూ చూడబోతున్నారా? అందుకే ముందు జాగ్రత్తగా రాయ్‌బరేలీ నుంచి పోటీకి దిగుతున్నారా? రాహుల్ గాంధీ వ్యవహారశైలి చూస్తే ఈ అనుమానాలే కలుగుతున్నాయని బీజేపీ నేతలు అంటున్నారు. ప్రధాని మోదీ మొదలు కొని స్మృతి ఇరానీ దాకా భాగ్ రాహుల్ భాగ్ అంటూ ఎద్దేవా చేశారు. వయనాడ్‌లో ఎన్నికలు పూర్తయ్యే వరకు రాయ్‌బరేలీలో పోటీ చేస్తున్న విషయాన్ని బయట పెట్టకుండా వయనాడ్ ప్రజలను సైతం రాహుల్ గాంధీ మోసం చేశారని వారు ఆరోపించారు. అమేథీ, వయనాడ్‌లో రాహుల్ గాంధీ ఓటమిని అంగీకరించారని, ఓటమి భయంతో ఆయన పరుగులు తీస్తున్నారని బీజేపీ నేతలు ఎద్దేవా చేస్తున్నారు. కాగా, శుక్రవారం నామినేషన్లకు చివరి రోజున రాయ్‌బరేలీ నుంచి రాహుల్ గాంధీ, అమేథీ నుంచి గాంధీ కుటుంబానికి సన్నిహితుడు కిశోరీలాల్ శర్మ అభ్యర్థిత్వాలను కాంగ్రెస్ అధిష్ఠానం ఖరారు చేసింది. సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ వెంట రాగా రాహుల్ నామినేషన్ దాఖలు చేశారు. 2004లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన రాహుల్ గాంధీ ఉత్తరప్రదేశ్‌లోని అమేథీ నుంచి పోటీ చేసి గెలిచారు. 2009, 2014లోనూ ఆయన అమేథీలో విజయం సాధించారు. 2019లో స్మృతి ఇరానీ చేతిలో 55 వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఓటమిని ముందే గ్రహించిన రాహుల్.. ఆ ఎన్నికల్లో అమేథీతో పాటు కేరళలోని వయనాడ్‌లోనూ పోటీ చేసి, విజయం సాధించి పరువు కాపాడుకున్నారు. ఈసారి కూడా ఆయన వయనాడ్ నుంచి పోటీ చేశారు. రెండో స్థానంగా ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ నుంచి పోటీ చేస్తున్నారు. అయితే, మూడుసార్లు గెలిచిన తన సొంత నియోజకవర్గం లాంటి అమేథీని వదిలేసి రాయ్‌బరేలీ నుంచి రాహుల్ గాంధీ పోటీ చేయడాన్ని బీజేపీ విమర్శిస్తున్నది. వయనాడ్‌లో ఓటమి భయంతో రెండో స్థానం నుంచి పోటీ చేయాలనుకుంటున్నారని,

› IIవ పేజీలో

## ఒక్కొక్కరూ పది ఓట్లు వేయండి



సిద్దిపేట సభలో మంత్రి కొండా సురేఖ వివాదాస్పద వ్యాఖ్యలు › 9

- కులం పేరును ప్రస్తావిస్తూ ఓట్ల అభ్యర్థన
- ఎన్నికల సంఘానికి బీఆర్‌ఎస్ ఫిర్యాదు
- ఈసీ హెచ్చరించినా మారని మంత్రి తీరు

## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా రాకేశ్‌రెడ్డి



ప్రకటించిన బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ › 9

## ఎమ్మెల్సీ దండె విఠల్ ఎన్నిక రద్దు

**కాంగ్రెస్ నేత పిటిషన్‌పై రాష్ట్ర హైకోర్టు తీర్పు**

**తీర్పు అమలు నాలుగు వారాలు వాయిదా**

**సుప్రీంలో సవాలు చేస్తానన్న విఠల్** › 9